ఆంధ్రభూమి

13-5-1962 ఆదివారం

వివిధ వ్యాసావళి

గతవారం తరువాయి

ప్రధాన అతిథి

మూలం తెలుగు

హరినారాయణచతుర్వేదోపాధ్యాయదూసిశివరామశర్మ

అడ్డంగా వచ్చాడు డబల్ ప్రేకు వేసి తిరుగుటనము తప్పించిన తర్వాత మూవస్తవర్ణనాతీతం. నేను యేకంగా తుళ్ళి నాతోటి వామిమీద పడ్డాను బలంగా అతని దేహాన్ని కౌగలించుకొని పట్టుకున్నాను హుడ్ లో కొంత భాగం చిరిగివచ్చినా తలమీద హెల్మెట్ నా అడ్డుకుంది,

తోటివాని ఆర్తనాదంతో కూడిన కేకలు అతి కష్టంమీద అతనికి విషయం బోధపర్చడ మైంది. తేరిచూశాను. కారు ఆగింది. గంపతల మీదనున్న వాడు గట్టుపుట్ట దాటుకుంటూ తరవేగంగా పరిగెడుతున్నాడు.

నాతోటివాడు రెండు చేతులు జోడించి కేకలెయ్య నారంభించాడు తోవారు. ధర్మరాజా! యింకా నాకు సమయ మానన్న మవలేదు ఇంతత్వరగా నన్ను తినుకుపోకు. చాల కోరికలు. ఆమోదాలు తరవాయివున్నాయి హుజూర్.

నటచార్, స్టీరింగు విడిచిపెట్టి దిగి విల్చున్నాడు. నావైపు తిరిగి అన్నాడు. వాడి తప్పలేదు బాబుగారు మీరు హుడ్ ను కిరాటంలా ధరించడం బట్టి జ్వర తీవ్రంలో మిమ్మల్నే యమ ధర్మ రాజనుకున్నాడు.

ఒక్కముక్క కూడ అవలేదు ఎంత బ్రతిమాలినా మరి వల్లెటూరుకు రానని మనసులోనే స్థిరపరచుకున్నాను.

బోవెట్ను యెత్తి నటచార్ తల దూర్చేశాడు. ఇరవై నిముషాలపాటు అన్నిరకాల ప్రయత్నాలు చేసి నవ తర్వాత అన్నాడు, కాదుసార్

భయార్త కంఠంతో ప్రశ్నించారు. ఏమిటికాదు?

వెధవకారు కదలదు. నటచార్ బోవెట్ నుమూసి తవసీటుకు తిరిగి వచ్చాడు.

నాని నిశ్చింతను చూసి ప్రశ్నించాను ఏంచారి.

చొక్కా చేత్తో ముఖం తుడుచుకుంటూ నిర్వికారంగా అన్నాడు "రేటులు తగలాలి"

అదేమిటి?

"అయ్యా తొయ్యాతి నేనొక్కడనే తొయ్యలేను. ఈ కారు అలవాటే యిది వదుస్తే రెక్కల గుర్రమే గాని ఒకసారి ఆపితే కదలడం కష్టం. అవెధన అడ్డు బాబట్టి అపాల్సి వచ్చింది.

నాలిక చివర అంగుడుకు తగిలించి నటచార్ విచారాన్ని సూచించాడు. ఉద్దేశం కారు అపక పోవడమే నయంగా వుండు వన్నటుంది.

నాతోటిమని వైపు దృష్టి సారించాను యేకంగా అపాద మస్తకం కవ్వుకున్నాడు. శరీరం గడ గడ వణుకుతోంది. ఇటువంటి వాడు లేచి కారు తోస్తాడని ఆశించడం కూడా అతిశయోక్తి. నటచార్ వైపు చూసి అన్నాను. కుసుంది. యిక్కడ నుండి యెంత దూరం?

వచ్చేశాం బాబు గారు ఇంకఅయిదు మైళ్ళే.

ఒకసారి ఆఖరు వ్రయత్నం చేశాను. కారు నడిచేందుకు యేమీ వుపాయం లేదా?

నటచార్ కొంచెం విసుకుంటూ వుపాయమే వుంటే మైదాన మధ్యలో కూర్చుంటామా! ఒక వుపాయం మాత్రం వుంది అని కొంచెం ఆలోచించి నటచార్ అన్నాడు.

ఆతృతగా నటచార్ వైపు చూశాను.

"ఇక్కడ మిమ్మల్ని వదిలి మళ్ళీ సీతారాంపూరు స్టేషనుకు తులని మెకానిక్కు దొరుకుతాడేమోనని నేను తిరిగి వెళ్ళడం. అదైనా వదహారు పదిహేడు మైళ్ళ దెబ్బ. వెళ్ళి రావడానికి ముప్పై రెండు మైళ్ళు. ఏదైనా యెద్దు బండి దొరికినా కొంత బాగుండు. లేకపోతే వెళ్ళి రావడానికి చాలాపైము తీసుకుంటుంది. ఇక యీ బాగా కూడా మంచిది కాదు. కొద్ది రోజులు క్రితమే ఒక పెద్ద మనిషి వాచీ మనీ పర్సు......"

కారులో నుండి దిగిపోయాను. చొక్కా చేతులు యెత్తి పెటుకొని అన్నాను. కానీయండి. ప్రారంభించండి. అయిదు మైళ్ళ దారి చూస్తుండగానే చేరిపోతాం.

నేను వెనుక వైపున, నటచార్ స్టీరింగు పాచుకొంటూ పక్క నుంచి తొయ్య నారంభించాం. నాతోటి వాడు నేను దిగిపోగానే కాళ్ళు చేతులు చాచుకొని చక్కగా పడుకున్నాడు.

యాత్రి ప్రారంభమయింది.

మైలు దూరం వెళ్ళేసరికి యెర్రబడి పోయాను. వ్యాపారస్తుల్లా ఉన్నా. పొంగి కాదు. పూర్తిగా ధూళి వళ్ళే. జాగ్రత్తగా కట్టుకున్న పంచను సైకిలు కచ్చకట్టుకున్నాను. పట్టు వాణిని బుద్ధి మంతులా ముందే తీసి కారులో వుంచాశాను.

ఒకసారికొరువిడుచుకొని నటచార్ ను అడిగాను కొంచెం ఆసట తీర్చుకుంటే బాగుండు.

నాటచారి నావైపు కళ్లు తిప్పి అన్నాడు "ఆలస్యమైపోతుంది. బాబుగారు. ఇవాళ రాత్రి మరి తిరిగి వెళ్ళలేదు,"

మరి రెండో మాటనవలేదు. పంచెను ముణుకులపైకి యెత్తి కట్టుకున్నాను. నోళ్ళ అవస్త వర్ణనాతీతం, పైపూరు రావాలని ఉదయాన్నే లేచి స్వహస్తాలతో పాలిష్ చేసుకున్నాను ఇప్పుడు పాలిష్ మాటెలావున్నా ధూళి వల్ల కోళ్ళ అవలు రంగేదో తెలుసుకోవడం కష్టం, నొరిటి మీంచే స్వేత చిందువులు జారి నొక్కాకిమీద పడుతున్నాయి. తిరుగు ముఖంతో యేదైనా యెడ్డబండి కన్పిస్తే పిసరంతయినా ఆలస్యం చెయ్యకుండా అందులో యెక్కి కూర్చొని యేదోవిధంగా సీతారాంపూరు స్టేషను చేరుకోగలనని మనసులోనే ప్రార్థిస్తున్నాను.

దురదృష్టం. మధ్యమధ్య కొంత మంది గ్రామవాసులు కనటంలేని ఆశ్చర్యంతో నావైపు చూస్తూండడం ఒక రిద్దరు వల్లె వడుచులు చంకలోని బిందెల్ని కాచుకుంటూను నావైపు చూచి చిరునవ్వులు చిందించడంతప్ప యేబండీ యెదురు పడలేదు.

ఎంతసేపు తర్వాతో సరిగా గుర్తు లేదు అనంతకాల మనుకుంటాను హఠాత్తుగా నటచార్ అన్నాడు "బాబుగారు,యిక కారులోనికెక్కికూర్చోండి"

ఏంటి సంగతి; యింత సేపటి తర్వాత కారు నడిపేస్థితికి వచ్చిందను కుంటాను పోనీ గుడ్డిలోమెల్ల మిగిలిన కొద్ది దారి కొంత విశ్రమించవచ్చు గాని అదికాదు. కారు సంగతి యథాతథంగానే వుంది. ఇంజనులో యేవిధమైన

కథానిక

స్పందనంగాని చలనంగాని లేదు నోళ్ళ దలికన థింగ్.

వచ్చేశాం బాబుగారూ ఇక్కడ మీరిక కారు తొయ్యడం బాగుండదు అయిదూళ్ళనుండి మిత్రుల్ని చూసెందుకు వచ్చారు.

ఇంతసేపటి తర్వాత నటచార్ కు తెలివివచ్చింది! కాళ్ళు రెండూ వివరీతంగా తోడేస్తున్నాయి. బాహాంతో గొంతు కెండి పోతూంది. నిజంగానే కొద్దిశాలం కూర్చోవడమవసరం.

జాగ్రత్తగా తలుపుతీసి మోటరులో నికి దూశాను. కూర్చునేందుకు స్థలం సంక్షిప్తంగావుంది. కారణం, నాతోవచ్చిన నాయన వీలున్నంతజాగాను ఆక్రమించుకొని పడుకున్నాడు. జబ్బుమనిషి ఎక్కువగా కదలడం సముచితంకాదు. ఏదో విధంగా అడ్డంగా కూర్చున్నాను.

కొద్దిసేపు తర్వాతే "వందేమాతరం" ధ్వని వినవచ్చింది. రెండు పక్కలా మనుషుల సమూహం వంటిమీద చొక్కాల్లేవు. సైకిలుకచ్చ కట్టుకున్న పంచలు చేతిలో వెదురుకర్రలు స్వేచ్ఛా సేవకులయి వుంటారని అనుమానించాను.

వారిలోనే ఒకరు నటచారును ప్రశ్నించారు. "ఏంటి సంగతి, నటచారు, తొయాల్సొచ్చిందే?"

మహా చికాకుతో నటచార్ జవాబిచ్చాడు "ఎప్పుడు చక్కగ నడిచింది. గనుక! ఇటికలు మోసిమోసి దీని ఆయుఃప్రమాణం అంతమై పోయింది.

ఏమాట చెవికెక్క లేదు. వెళ్ళినా అర్థం చేసుకునే స్థితిలో లేను. దుప్పటిలో ముఖం తుడుచుకున్నాను. ఎంతయినా ఒక సభకు ప్రధాన అతిథిని.

మైదాన మధ్యంలో స్టేజి అప్పుడే జనం జాతా గుమిగూడారు. చాల మంది బుర్రలమీద తడిగా మంచాలు చెతిలో వినన కవులు వున్నాయి. చాల దూర గ్రామాల నుండి వచ్చినట్టుంది.

ఎవరో ఒకతను కేకవేసి చెప్పారు. పెద్దమనిషి యేకంగా స్టేజి యెక్కించి యిప్పటికే ఆలస్యమై పోయింది.

ఏయింట్లో నయినా కొంత విశ్రమిద్దాం కాళ్ళు చేతులు కడుక్కొని ఒక గ్లాసుడు నీళ్ళు తాగుదా మని ఆశించాను గాని అది జరగని పని నీళ్ళు యేకంగా స్టేజి మీదకే తీసుకుపోగోర్తున్నారు.

ఒక నాల్గు కుర్చీలు. అన్నీ ఖాళీ వేవున్నాయి. ఒకటి నేను దిచాలు పర్చుకున్నాను. కుర్చీలో సమంగా కూర్చొని యిటూ అటూ చూశాను. నిన్న వర్షం పద్దాదిగాలోలు అక్కడ క్కడ నీళ్ళు చేరాయి. రెక్కపురుగులు యెగురుతున్నాయి. స్టేజివిని అప్పటికీ పూర్తి కాలేదు. వెదురు నిచ్చెనలు మోస్తూ మనుషులు తెరలు వేలాలదిస్తున్నారు ఏదో నాటకం గురించి యేర్పాట్లు చెస్తున్నట్టుంది. కొంతమంది బల్లలమీద బలంగా మేకులు కొడుతున్నారు. దగర్లోనే ఒక కుర్రాడు వినన కర్ర పట్టుకొని వినురుకుంటున్నాడు. వానివైపు తిరిగి అన్నాను తమ్ముడూ, ఒక గ్లాసు నీళ్ళివ్వగలవా?

"నీళ్ళా? కొబ్బరి బొండాం ఒకటి తాగితే నాటకం వుంది. పాంచాలి నాటకం. ముఖ్యమైన పోర్షను ద్రౌపదిదే. అదే నిన్న టినుండి జ్వరంతో ఊ,ఆ,అంటోంది చిట్టా పైద్యుల మండి "హరాన్" డాక్టరువరకు అందరూ వాళ్ళింట్లోనే వున్నారు ఎలాగైనా ఒక్కసారి లేవగలమని. లేవకపోతేనే గొప్ప చిక్కు. అయిదూళ్ళవాళ్ళువచ్చి చేరతారిక్కడ పదిరోజుల ముందుమండి మేం దండోరా వేయించాం"

ద్రౌపది తేని స్టేజి స్థితిని ఊహించే కుర్రాడు విచారం పొంచుతున్నట్టుంది.

మళ్ళీ స్టేజిమీదకు వెళ్ళి కూర్చున్నాను ఈ లోగా పని కొంత తేమిలింది. ఒక కుర్చీలో పదహారు పదిహేడేళ్ళ కుర్రాడి ఫోటో వుంది. దానిమీద బంతిపూల మాల వ్రేలాడుతోంది.

కొద్దిసేపు కూర్చున్న తర్వాతే ఘోరం. ఒకాయన వచ్చి ముందు కూర్చున్న కుర్రాళ్ళ వద్దకు వెళ్ళి అన్నారు. ఇతన్నిక్కడెవరెక్కించారు?

ఇతన్ని అంటే నన్ను. ఇక్కడ అంటే స్టేజిమీద.

కుర్రాళ్ళు గుసగుసలాడుతూ ఏం చెప్పారో విన్పించలేదుగాని ఆయన మాటలు విన్పించాయి.

"మీకు జ్ఞానం ఎప్పుడొస్తుంది? ముందుగా క్రింద కూర్చోపెట్టాలి. ఆ తర్వాత వేరు ప్రపోజుచేస్తే అప్పుడు సభాపతి, ప్రధాన అతిథి స్టేజిమీదకు రావాలి. సభాసమితుల నియమాలు కూడ తెలియవూ!"

కుర్రాళ్లు ఏమి చెప్పడాన్కి ముందుగానే నేను లేచి నిలబడ్డాను. స్టేజిమీద దిగివచ్చాను. కుర్రాళ్ళు కుర్చీ లాగి నాకు కుర్చీదిక్కిచ్చారు. కూర్చోపెట్టడమే కాదు దానితోపాటుగా ఎంతసేపు వ్యవహారం సార్ ఇప్పుడే మీదిక్కెళ్లి పోదురుగాని అని అభయం కూడ ఇచ్చారు.

క్రమంగా కార్యక్రమంతా వచ్చారు పెద్ద స్వేచ్ఛా సేవకుల గుంపు. ఒకర్ని అయిదుగురు కల్సి నడిపించుకుంటూ తీసుకొచ్చారు. మధ్యమన్న మనిషి కన్పించలేదు. వంచపాండవ పరివేష్టిత అయిన ద్రౌపది రోగశయ్యమండి లేచి వస్తూండవచ్చని అనుమానించాను.

ఆఖరుకు సభాపతి గారొచ్చారు. నల్లని ఉండ్రాయివంటి శరీరం. పూర్తిగా ఇంట్లోనే ధరింతవలసిన బట్టలు. పొట్ట బరీను, దానికన్నా పొట్టి పంచె. కాళ్లకు రబ్బరు చెప్పులు.

పరిచయమైంది. ముందుగానే విచారించారు. "మహాశయునికి చాలా కష్టం కల్గిందని విన్నాను! చాలాదూరం నడిచి రావలసివచ్చింది. నటచార్ ఏమీ చెప్పలేదు లెండి. "ఫాటిక్ "నుండి విన్నాను,

ఫాటిక్"?

"ఆ"మీ మ్మల్ని తీసుకురావడాన్కి వచ్చినవాడు. ఏమిటో, వాళ్ళ వనులు నెలకు పదిహేను రోజులు మలేరియాతో వుంటాడు. వాడికిలాంటి కార్యభారాల్ని ఎవరైనా వచ్చచెప్పుకుంటారూ?"

ఆతర్వాత సభాపతి ఇంకా ఆత్మీయులయారు. "అన్నీ కుర్రతరహా వనుకే. ఆ "అవా"గాడు ఎవడైతే చచ్చాడో వాడు పెంకివాడిలో మొదటరకం. ఒకరి చెట్టు వండుకాయ గాని ఇంకొకరి చెరువులో చేపలు గాని వుంచుకుందికి విల్లేక పోయేది. ఎముకల్ని వట్టేశాయి వాడి పేరుమీద లైబ్రరీకూడ! వాళ్ళ అసలు ఉద్దేశం నాటకం వేద్దామని. అంచేత ఏదోఒక సందర్భం ఉండడం అవసరం. ఈ లైబ్రరీకి దీంతో కలిసి మూడు వార్షికోత్సవాలు జరిగాయి. చందా లిస్తూ ప్రాణం అంతమైపోతుంది గానీ చెప్పేదెవరు?"

సభ కార్యక్రమం ప్రారంభమయి పోవడంవల్ల భట్టు మహాశయుడు అగిపోవాల్సి వచ్చింది.

మళ్ళీ యిద్దరం స్టేజెక్కాం, మేమే కాదు. లైబ్రరీ సెక్రటరీ కూడ యెక్కారు. కార్యమాచి పరిచడమైంది. నేను, భట్టుమహాశయుడు రావడం వల్ల లైబ్రరీ సభ్యులేకాక కుసుంది గ్రామమే ఈరోజు ధన్యమైందనే మాట వినవచ్చింది.

ఆ తర్వాత వక్తలటర్నొచ్చింది.

స్వర్గస్థుడైన అనంగుని అను చరులనుకుంటాను. ఒకరిద్దరు అతని గుణగణాలను వర్ణించారు. ఆ తర్వాతనో పెద్దమనిషి స్టేజిమీదకురాగానే సభలో కలకలం రేగింది.

సభాపతి నావైపువంగి అన్నారు. సర్వనాశనమైంది. గంటలోపున ఆగదు. ఎవరతను?

'మదన్ పూరు' మెట్టరు పీడిఖాధతో సభ జరిగే ఉపాయం లేదు. మదన్ పూరులో అన్నాబంధయి పోయాయి. అంచేత యివ్వడు తతిమా వూళ్ళంట తిరుగుతున్నాడు'

పెద్దమనిషిని తేరిపార చూశాను. ఇద్దరు చొక్కా భుజంమీద వాటీ కుష్కించిన శరీరం.

పెద్దమనిషి కుసుందిచరిత్రను ప్రారంభించారు. వర్ధనరాజులే సమయంలోని యేమేమి కుండ పాత్రలు కుసుంది మైదానంలో దొరికాయో వాని నిమూలాధారంగా అతను కుసుంది యొక్క బంగారు తుల్యమైన గతచరిత్రను వరించుకు పోతున్నారు. అర

(మిగతా 4వ పేజీలో)

సామాజిక శాస్త్రవేత్త పరిశీలన:

'ఆత్మహత్యలు'

స్తామాజిక శాస్త్రము అనాది సిద్ధంగా మన దేశంలో వాడకలో నున్నది. ఈ శాస్త్రము ఆర్యావర్తశాలములో కూడా వ్యాపించినట్లు పురాణ చరిత్రాదుల నుంచి అనేక నిదర్శనలు చూపవచ్చు. మొట్ట మొదట ఈ శాస్త్రాన్ని అర్థం చేసుకొని వాడుకలో పెట్టినది మన మహర్షులేనని చెప్పుటకు సందేహము లేదు గౌతమబుద్ధుని తండ్రి శుద్ధోధనుడు, సామాజిక శాస్త్రవేత్తలను రావించి తన తనయుని సామాజిక లక్షణాల బరిశీలింపజేసెనని, ఇప్పటికి రెండు వేల అయిదువందల సంవత్సరములకు పూర్వము పుట్టిన బుద్ధునియొక్క జీవిత చరిత్ర వెల్లడిచేయుచున్నది. భారత దేశ నాగరికతతోపాటు ఈ సామాజిక శాస్త్రము కూడ ఇతర దేశములలో ప్రవేశించి మహోన్నత స్థానాన్ని గడించినదని చెప్పుటకు విశేష ప్రమాణిక శాస్త్రములు గలవు. గ్రీకులవాగారికత ప్రపంచ దేశాలలోకల్ల గొప్పదనీ, అనంతగుణశోభితమనీ అంటారు. ఈ శాస్త్రం గ్రీకుప్రజలఆదరాభిమానములు పొంది ఇతర శాస్త్రములవలెనే ఇది కూడ శాస్త్రీయమైనదను భావమును వ్యాపింపజేసినది. అక్కడ ఉద్భవించిన పూర్వమే ఈ శాస్త్రం మన దేశంలో ప్రకటీకృతమై యున్నదని, నిరూపించడానికి సముద్రుడు, నారదుడు మొదలగు మహర్షులు వ్రాసిన ఎన్నియో గ్రంథాలలో నిదర్శనాలు కనిపిస్తాయి. ఈ శాస్త్రము మన దేశములో క్రమేణ క్షీణించి భూతభేతాళ శాస్త్రములతో నొకటైపోయినది. దీనిని కొందరు వృత్తిగా పెట్టుకొని ధనార్జనమునకు పూనుకొన్నారు. దానిని శాస్త్రముగా భావించి, పరిశోధనచేసి పేరు ప్రఖ్యాతులు గడించిన వారు మన దేశంలో చాలామంది ఉన్నారు.

హస్తములోని రేఖా నౌష్టవములను బట్టి మానవుని స్వభావ లక్షణములను భూతవర్తమాన భవిష్యత్తులపై శుభాశుభ ఫలితాలను చెప్పవచ్చు. ఆత్మహత్యకు కారణములు, అది ఎప్పుడు తటస్థిస్తుంది. అను విషయములను హస్తములోని అరచేతి రేఖలబట్టి చెప్పవచ్చును. ఇవి చూపించు రేఖలు, చిహ్నములో మనిషిలో పుట్టుకతోనే అరచేతిలో చెక్కియుండును. పదుపాలుగు సంవత్సరాల వయసు వరకు రేఖలు చేతిలో స్థిమితముగా నుండవు. తరచుగా మానవుని స్వభావ

"గిరి"

మునుబట్టి మారుతూ వుండును. జరుగబోవు శుభాశుభ ఫలితములు మానవుని చేతిలోని రేఖలు పదునెనిమిది సంవత్సరాల తరువాతనే రూడిగామారుచును. ఆత్మహత్య గా పించు కొను వాధి సాధారణముగా మనోవ్యాధి పీడితులనీ, అధైర్యులని అంటారు. కాని అది విశ్వసనీయం గాదు. ఈ కార్యానికి బూనుకొన్నవారు ఒక ప్రత్యేక తరగతికి చెందినవారు. అప్రతిష్టలు, దుఃఖాలు, కష్టాలను ఎదుర్కొని పోరాడేస్వభావం వీరిదిగాదు. ఎన్ని కష్టాలైనా ఓర్చుకొని అప్రతిష్టలను సహించి జీవితముపై మనుకారంవదలక బ్రతుకే శ్రేయస్కరమని తలచేవారిది మరొక తరగతి. ఎంతో ధైర్యము గలవారైతేనే ఈ పనికి పూనుకోగలరు. యుద్ధంలో మహాకుట్రలను వినియోగించి, మహావీరులనిపించుకొన్న ఎందరో సైనికులు ఆత్మహత్య గావించుకొనుట వేనెరుగుదుము. ప్రపంచము నంతాకారు మారు గావించిన మేధావి. రైర్యశాలి 'హెర్ హిట్లర్' మరణం అందరికి తెలిసిన విషయమే. మనకు తెలియనిశక్తి ఒకటి మనలోఉంది. మనఅనుజ్ఞ లేకుండనే మన వ్యవహారాలను నడిపిస్తుంది. ఒకరికి మంచిఅనిపించినది. మరిఒకరికి కీడుగావొచ్చు. ఇది మంచిదిఅని చెడ్డఅని చెప్పడానికి మనం అర్హులం కాము. ప్రతి నిర్ణయము వారివారి మేధాశక్తిపై ఆధారపడి ఉంటుంది. ఆత్మహత్య చేసుకోవడానికి ముందు ఎన్నోసార్లు తమలో మంచిచెడ్డ ఆలోచించి తర్కించుకొంటారు మహామేధావులు. ఇటువంటి నిర్ణయం ధైర్యము లేనివారిపనిగాదు. ఎంతో ధైర్యము మనోనిక్కటము వుంటేనే మానవుడు ఆత్మహత్యకు పూనుకుంటాడు.

హస్తము ఆకారసౌష్టవ భేదములు బట్టి ఏడువిభాగములుగా విభజింపబడియుండును. లౌకిక, రజో, ఆధ్యాత్మిక, కళా, యోగ, తమోమిశ్రితము హస్తములు. ఆత్మహత్యను తలకెట్టుకొనుట నూటికి తొంబైశాతం కళా లేక సాత్విక హస్తములు గలవారై ఉందురు. కళాహస్తము; మాంసరహితములైన వ్రేళ్ళు, ఉలికియున్న కణువులు. నిడుదలైన గోళ్ళుకలిగి, హస్తము పొడవైన విశాలమై తేజోవంతమై లోచాకృతిగ నుండును. ఇటువంటి హస్తము గలవారు ప్రాపంచిక సుఖములందు విరాగులై ఆధ్యాత్మిక జీవనమునందే విశేషశాలము గడుపుచుందురు. బోధనలకు లోబడు చుందురు. ఇతరుల ఎప్పుడు ఎదోఒక ఆలోచనలో మునిగి ఉందురు. (1వ చిత్రం చూడుడు)

సాత్వికహస్తము పొడవుగ, కోమలమై సుందరమైన వ్రేళ్ళతో ప్రక్కలకువంగి, దీర్ఘములై యున్న గోళ్ళను కలిగి సన్నమై, కోమలమై, తేజోవంతమై అతిసుందరమై యుండును. ఇటువంటి హస్తములుగల మానవులు దేవలము మానవిక తత్వములో గూడినవారు. సత్వగుణ ప్రధానులు, శాంతియుతులు ఎల్లప్పుడు భావప్రపంచములో మునిగి తేలుచుందురు. ఏకాంతము మపేక్షింతురు. చంచలమైన మనస్సు,అందుబాటులోలేనిఅభిలాషలు, ఎల్లప్పుడును చింతానిమగ్నులై యుందురు. వీరిమనస్సులు అతిమార్దవములై సంతోషమునకుగాని, దుఃఖమునకుగాని శీఘ్రముగా జోటిచ్చుచుండును. మాటబడజాలరు. లౌకికజ్ఞానము అవలంబించారు. (2వ చిత్రం చూడుడు)



1వ చిత్రం



THE PSYCHIC HAND

2వ చిత్రం

మాతృత్వానికి ఎడా - పెడా

అమ్మ, తనను రంగడులాగా ఎందుకు చూడటంలేదో ఎనిమిదేళ్ళ గోపికి అర్థంకావటంలేదు. రంగడికి కాఫీయిస్తుంది. తనప్పుడు వంటింటి ఛాయలకైనా రానివ్వదు. రంగడికి ఏప్పుడూ క్రొత్తబట్టలు కొనియిస్తుంది. కాని తన చినిగిపోయిన చొక్కాలకు కనీసంమాసికలన్నా వేయిందదు. ఇద్దరికి అన్నం పెట్టేటప్పుడు . సైతం వ్యత్యాసం

కె. యస్. కె. వెంకటేశ్వర్లు

స్టంగా కనిస్తుంది. ఈ విధంగా ఎందుకు స్పష్టగుగుతున్నదో,కామచేసిన అపరాధం ఏమిటో ఆ పసికందకు ఎంత ఆలోచించినా అర్థంకాదు.

ఏడుస్తున్న గోపిని ఒకనాడు తండ్రి ధర్మారావుదగ్గరకు తీసికొని అడిగాడు. "ఏరాగోపీ ఎందుకు ఏడుస్తున్నావు?"

"మరే....మరే....అమ్మ చెప్పద్దంది"

"ఏమని చెప్పద్దంది?"

"తను నన్ను కొట్టిందని"

"ఎందుకుకొట్టింది?" దాదాపు ఈప్రశ్న వేయటం ధర్మారావుకి ఇదే మొదటి సారి. రాధ కావురానికివచ్చిన ఈ పది సంవత్సరాలకాలంలో ఆతనెప్పుడూ ఆమె చర్యని ప్రశ్నిస్తూ కనిన. సూచన ప్రాయంగా నైనా ప్రవర్తించలేదు. ఈ గడచినకాలంలో రాధ గోపిపట్ల ఎంత నిర్లాక్షిణ్యంగా ప్రవర్తిస్తున్నదో గ్రహించిన ధర్మారావు, ఇక ఉపేక్షించటం మంచిదికాదన్న నిర్ణయానికి వచ్చాడు అందుకేరాధని శిక్షించాలనే ఉద్దేశ్యంతో గోపినుండి నేరారోపణలను పొందాలని అడిగాడు.

"రంగడు నెయ్యిపారబోస్తే నన్ను కొట్టింది. అమ్మ అన్నాడు గోపి అంతే ఛర్రున లోపలికి వెళ్ళాడు ధర్మారావు

* * *

ధర్మారావుకు రాధ రెండవభార్య పెద్దభార్య సీత జీవించివుండగానే రాధతో వివాహంజరిగింది, అదినిజంగా చాలావిచిత్రంగానే జరిగిందని చెప్పాలి. సీతకు చేసిన బల్లే ఈ విచిత్రపరిస్థితులకు దారితీసింది.

ఒకనాడు సీతకు జబ్బు బాగాముదిరింది. బ్రతికే ఆశలు ఏ కోశానా కన్పించలేదు. సీతకు ధర్మారావంటే ప్రాణం ధర్మారావుకూ అంతే. ఎంతో అన్యోన్యంగా కాలక్షేపం చేసిన ఆ దంపతులకు అతి విషాద సమయమిది తన మృతివల్ల తనభర్త జీవితం మ్రోడయిపోవటం సీతకు ఇష్టంలేదు. తన భర్త జీవితంలో అనుభవించాల్సిన మధురానుభూతులు ఇంకా ఎన్నోవున్నాయి. వాటినన్నిటిని తన మృతివల్ల తనభర్త ఎందుకు పోగొట్టుకొనాలి? ఆ యవసుఖంకంటే తన కింకేంకావాలి? తన మృతితో తన భర్త జీవితం చీకటి కాకుండాపుండేందుకు వేరే"వెలుగు"మ తన బ్రతికివున్నపుడే ఏర్పాటు చెయ్యాలి. తన భర్త ఋణం తీర్చుకోవటానికి, ఆఖరు క్షణాలలో ఇంతకంటే తాను చేయకల్గిందేమీ లేదు. అని నిశ్చయించుకున్నది సీత. వెంటనే తన పుట్టింటి పూరిలో, దిక్కులేక అనాథగా పడివుండే రాధను పిలిపించింది. జీవన్మరణాల మధ్య వెనుగులాడుతున్న సీత. రాధను చేసుకొటానికి భర్తను బలవతం చేసింది. అదే తన ఆఖరుకోర్కె అని ఆ ఒక్క కోర్కె తీర్చమనికోరింది తన సమక్షంలోనే ఆ వివాహం జరిగితే ఆ తృప్తితో తాను నిశ్చింతగా కళ్ళు మూస్తానని, భర్తని అంగీకరించమని ప్రాధేయపడింది. అంతిమస్థితిలో వున్న తన భార్య కోర్కెను తిరస్కరించ లేకపోయాడు ధర్మారావు. సీత తనచేతులు మీదుగానే ధర్మారావుకు, రాధకు వివాహం చేయించింది.

అనుకోని విధంగా విధిఅనుకూలించి, సీతకే ప్రమాదం ఒకుగలేదు. బ్రతికి బయటపడ్డది.

ధర్మారావు ఇద్దరు భార్యలను ఏంతో ఆప్యాయతతో చూచేవాడు సీతకూడా రాధంటే ఎంతో అభిమానంగా ఉండేది.

రోజులు గడుస్తున్నాయి. ఇద్దరూ గర్భవంతులయ్యారు. ఇద్దరూ ఒకే రోజున ప్రసవించారు. కాని మృత్యుదేవత ఈ సారి సీతను వదలదల్చుకోలేదు ప్రసవించిన కొన్ని క్షణాలకే పసికందుని ఈ లోకంలో విడచి, కాలగర్భంలో కలసిపోయింది సీత. రాధకూడా, మగపిల్లవాడినే ప్రసవించింది.

సీత మరణంతో రాధకు ఏదో స్వాతంత్ర్యం వచ్చినట్లు భావించింది. ఇక ధర్మారావు తన ఆదుపు ఆజ్ఞలలో వుండవలసిన వ్యక్తిగా భావించుకొంది. తన స్వంత కొడుకుతో సమంగా తన సవతి కొడుకును ఎందుకు చూడాలనే భావంగూడా కల్గటానికి ఎంతోసేపు పట్టలేదు.

సీత మరణించినపిదప ధర్మారావుకు జీవితమంటే ఒక విధమైన విరక్తి కల్గింది. అవిరక్తే, రాధ ఆహాయిత్యాలకు బాగా దోహదం చేసింది చెప్పాలి. ఆ రోజుమంది, ఏ వాడూ, రాధ చర్యలమగమనిస్తున్నా గర్తించలేదు ధర్మారావు.

కాని ఈ నాడు ఇక సహించ దలచలేదు.

అందుకే గోపి చెప్పిన మాటలు విన్న వెంటనే చరాచరా రాధ దగ్గరకువెళ్ళి అవమ్యాంగా తయారవుతున్నాయి. ధర్మా ధర్మాలు బొత్తిగా మరచిపోతున్నావు"

"ధర్మారావుగారి భార్యకు వాటితో పనేమిటి?" సరదాగానే అంది రాధ. బహుశా భర్త కోపము అర్థంచేసికొని వుండదు, అపుడు ఎలా అరంచేసుకుంటుంది. పదేళ్ళతరువాత ఈరోజేకదా ధర్మారావు కోపంగా ప్రవర్తించటం.

"రాధా? జాగ్రత్తగా విను. గోపిని ఎందుకలా హీనంగా చూస్తున్నావు? నీ కొడుకొకటి. వాడొకటినా? వాడికన్నా ప్రతికివుంటే వాడిగతి ఇలాఉండేదా? ఇన్నాళ్ళు నీ చర్యల్ని గమనిస్తూనే వున్నాను. ఇక సహించేది లేదు. గోపి విషయంలో ఇక ఎలాంటి అక్రమం జరిగినా నీకీయింట్లో స్థానం వుండదని తెలుసుకో! సీత కొడుకుని ఇలాగేనా నీవు చూసేది? పూటకు తిండిలేక మలమల మాడి భస్మన్నీ నిన్ను, ఆదరించి, అభిమానంతో విశాలహృదయంతో ఈ యింటి యిల్లాలిగాచేసింది. అటువంటి కరుణామూర్తికి నీవుచేస్తున్న ప్రత్యుపకారం ఏమిటి? గోపిని మాడ్చి చంపుతున్నావు. అష్టకష్టాలు పెట్టుతున్నావు.అంతేనా? జరిగిందేదో జరిగింది ఇకనుంచి అయినా జాగ్రత్తగా మసు

(మిగతా 4వ పేజీలో)

ఈవారం గ్రహబలం

13-5-1962 మొదలు 19-5-1962 వరకు

గ్రహస్థితి

మేష వృషభాలలో రవి,వృషభంలో బుధుడు, వృషభ,మిథునాలలోశుక్రుడు కర్కాటకంలో రాహువు మకరంలో శని శేషువులు. కుంభంలో గురువు. మీనంలో కుజుడు. సింహ, కన్య, తులా వృశ్చికాలలో చంద్రుడు.

మేషం

(అశ్విని, భరణి, కృత్తిక 1)

గ్రహబలం పూర్తిగా అనుకూలంగా ఉందని చెప్పడానికి వీలులేదు. ఆప్తుల బలహీనతలతో ఇబ్బందులు రాకుండా తప్పించుకుంటారు స్వంత పనులకంటే బయట వ్యవహారాలలో తిరుగుడు ఎక్కువౌతుంది. మీ మీద నిందలు మోపడానికి కొందరు ప్రయత్నాలు చేస్తారు బంధువులతో మాట పట్టింపులు రాకుండా చూచుకోండి. డబ్బు ఇబ్బందులుండవు. మీకు రావలసిన బాకీలు వసూలువరచి పెటుబడులకు ఖర్చుచేస్తారు. కుటుంబంలో స్వల్ప విషయాలను పెంచుకొని కలహాలు తెచ్చుకుంటారు మీ స్వంత ఆరోగ్య విషయంలో జాగ్రత్తగా ఉండండి. ఉష్ణాధిక్యం చేయవచ్చును కోర్టు కచ్చేరీపనులు పరిరక్షించుకుంటారు కమీషన్ బేరాలు లాభించును. కవుళ్ళు కదపాలు ఒక నిర్ణయానికి వచ్చి తీరా సంతకాలు చేసేటప్పుడు ఎవరో ఒకరు అడ్డుపుల్లలు వేసి చెరిచే ప్రయత్నాలు చేస్తారు సంఘ కార్యాలలో ఉత్సాహం పెరుగుతుంది. త్రిప్పట, శ్రమ ఎక్కువగా ఉంటుంది. వృత్తివ్యాపారాలలో పోటీలు కనుపించినా మీ అంచనా ప్రకారం లాభిస్తుంది ఉద్యోగాలలో గౌరవముంటుంది.

వృషభం

(కృత్తిక 2 3 4 రోహిణి మృగశిర 1,2)

మీరు అందరిని కట్టుకుని అనుకూలంగా పనులు నెరవేర్చడానికి చేసే ప్రయత్నాలకు కొన్ని ఆటంకాలు వచ్చును. మీవల్ల కావలసిన పనులు ఇతరులు చేయించుకుంటారు మీకు సహాయానికి ఒక్కరు కలిసిరారు. అనుభవం మీద మనుష్యుల స్వభావాన్ని తెలుసుకుని మీ శక్తి మీద నే మీరు ఉండాలనే నిర్ణయానికి వస్తారు.శ్రమపడి పనులు చక్కచేసుకుంటారు ఆదాయం తృప్తిగా ఉంటుంది పిల్లల శుభకార్య ప్రయత్నాలు చేస్తారు. ఒక చిత్రమైన రహస్యం తెలుసుకుంటారు. స్థిరాస్థికి సంబంధించిన చికాకులు వచ్చును. కిరాయిదార్లతోను వౌకర్లతోను ఘర్షణలు వచ్చును.స్పెక్యులేషన్ లో నష్టాలు రావు కుటుంబంలోఆనందం పొందుతారు. మీమాటనైపుణ్యతతో అధికారుల సహాయం పొందుతారు భాగస్తులతో కలిసి చేసే వ్యాపారం లాభిస్తుంది ఉద్యోగ ప్రయత్నాలు అనుకూలించును ఆరోగ్యాలు బాగుంటాయి. వ్యాన్సిసామాన్లు కొంటారు. 17 నుంచి చురుకుదనం, ఉత్సాహం కల్గుతుంది

మిథునము

మృగశిర 3,4 ఆరుద్ర, పునర్వసు1,2 3

మీ ప్రయత్నాలు వృథాపోవు కొద్ది అనుమానాలు పడుతున్నా, పట్టుదలతో కార్యనిర్వహణ చేస్తారు. శత్రువులుండరు. వ్యవహారాలు మధ్యవర్తుల సహాయంతో రాజీగా పరిష్కరించుకుంటారు. ఆర్థికంగా చెప్పుకోతగిన మార్పులుకన్పించవు అవసరాలకు కొద్ది ఋణాలు చేయవలసిఉంటుంది. గౌరవ మర్యాదలు బాగుంటాయి. ఉపకారాలంటే నెవికోనుకుంటారు మాట నిలబెట్టుకోడానికి ఎంతశ్రమైనా పడతారు కమీషన్ బేరాలు అగ్రిమెంట్లు హఠాంతమందు పూర్తిఅవుతాయి. విద్యార్థులకు అనుమానాలు కల్గును, భాగస్తులతో సంప్రదింపులు జరుపుతారు. వితృవర్గ బంధువులమండి ఆహ్వానాలువచ్చును. ఉత్సాహంకొరకు వినోద శాలదేవం చేస్తారు. అధికారులమీదఉండే అనుమానాలు తొలగిపోతాయి. దైవబలంతో స్వల్ప ఆటంకాలను ఎదుర్కొనకల్గుతారు. కుటుంబంలో ఒకరిమీద ఒకరు నిందలు మోపుకుంటారు. వృత్తి వ్యాపారాలు మీరు ఊహించుకున్న ప్రకారం నెరవేరుతాయి. ఉద్యోగం లాభాలు కనిపించకపోయినా పనులభారం పెరుగుతుంది.

కర్కాటకం

(పునర్వ సు॥, పుష్యమి, ఆశ్లేష)

మీకు మనో ధైర్యం. సహనం ఉంటుంది ఏవనైనా నిమిషంలో పూర్తి చేయకల్గుతామని దిగువారు. తరువాత తాని మంచిచెడ్డలు మనసుకు తెలియవు. కొందరు మిమ్మల్ని గురించి అసూయా ప్రసంగాలు చేస్తారు. మీకు వచ్చే అవకాశాలు లేకపోయినా వృథాఅనుమానాలు కలుగుతూఉంటాయి. శరీర శ్రమవల్ల ఆరోగ్యం బాగుండకపోవచ్చు అధికారులు మొదట కొద్దిగా బెట్టుగా మాట్లాడినా మీ సామర్థ్యంతో వారిని మీ మార్గానికి తిప్పుకొని ఉపకారాలు పొందుతారు. మీరు ఉపకారాలకు పూనుకోవడం మంచిదికాదు. దానివల్ల మీ స్వలాభాలు పోగొట్టుకుంటారు. విరోధాలకు కొంత కాలం వెళ్లబుచ్చుతారు. కుటుంబంలో ఆనందంఉంటుంది. కమీషను వ్యాపారాలు లాభించును. ఆదాయం పెరిగే అవకాశాలు కన్పించును వాహనాలకు యంత్రాలకు డబ్బుఖర్చు చేస్తారు. అనుకోకుండా ప్రయాణాలు చేయవలసిఉంటుంది. కవుళ్లు కదపాలు పూర్తి చేస్తారు పాడిపంటలుఅభివృద్ధిగా ఉండును–వారమధ్యలో ఉద్యోగంలలో సంతోషవార్తలు వింటారు.

సింహం

(మఘ, పుబ్బ, ఉత్తర, 1)

పనులలో తీరికఉండదు. తెరిపిన పడ్డామనేమాట ఉండదు. ఒక పని నా గిఅయేటప్పటికి మరొకటి విడ్డంగా వస్తుంది. కొందరు వయసు ఉంటుంది. ప్రస్తుతంలో పై బాధ్యతలు నెత్తినిపెట్టుకోవద్దు. మీరు శ్రమపడి ఉపకారాలుచేసినా నిష్టూర్యాలు తప్పవు మీకు కలిగేఫలితం ఏమి ఉండదు. కుటుంబంలో ఆనందంగా గడిచిపోతుంది శుభకార్యాలాలోచనలు చేస్తారు. పిల్లల అభివృద్ధినిగురించిన ఆలోచనలు చేస్తారు, అధికారులతో చర్చలుజరుపుతారు. [illegible] లలో అనుకూలత [illegible]ణం కల్గుతుంది, బంధువులను దూరంగా ఉంచండి. వారి పలహాలను వినడం మంచిదికాదు డబ్బు ఇబ్బందులుండవు మీరు ఎదురుచూస్తున్న శుభవార్తలందుతాయి, కాంట్రాక్టుపనులు మీ అంచనా ప్రకారం నడుస్తాయి. పాడివంటలు తృప్తిగాఉండును. మీకు ఉష్ణాధిక్యంవల్ల గర్భకోశమందు నలత చేయవచ్చు. వౌకర్లవల్ల మీరు శ్రమపడకుండా కొన్ని పనులు పూర్తి అవుతాయి. వృత్తివ్యాపారాలు సంతృప్తికల్గించును ఉద్యోగులలో మార్పునువచ్చే అవకాశాలున్నవి.

కన్య

(ఉత్తర 2, 3, 4 హస్త, చిత్త 1, 2)

మీరు మనసులో అనేక ఆలోచనలు చేస్తారు. ఏదీఒక నిశ్చయమంటూ ఉండదు శత్రుబాధలుంటాయియనే అనుమానాలు కల్గుతూఉంటాయి. పనులు చేతికందినట్టు కనిపిస్తాయి. తీరావిచారికి వచ్చేటప్పటికి ఆశాభంగం కల్గుతుంది, ప్రస్తుతం ఎవరినీ నమ్మేశాలంకాదు. ఆదాయం బాగుంటుంది దండుగ ఖర్చులు పెరగడంవల్ల చేతిలో నిలవ ఉండదు కుటుంబంలో ఆనారోగ్యాలుంటాయి. మిగతావిషయాలు ఆనందంగా ఉంటాయి. మీరు ఎదురుచూడని గొప్ప చిక్కుఒకటి వచ్చిపడుతుంది. దానిని సవరించుకునేటప్పటికి తలప్రాణం తోకకి వస్తుంది. వయసునిండిన ఒక వృద్ధుడిమీకు సహాయంచేస్తారు దానితో ధైర్యం. ఉత్సాహం కల్గుతుంది కమీషన్ బేరాలు స్పెక్యులేషన్ వంటి ఆశలకు కాలంకాదు ప్రయాణంచేయడం మంచిదికాదు. కవుళ్లు కదపాలు పూర్తి కావు. పాడిపంటలు తృప్తిగాఉండవు, అప్పుడప్పుడు విసుగుదల వైరాగ్యం కల్గుతుంటుంది వౌకర్లతో జాగ్రత్తగా వ్యవహరించండి వృత్తివ్యాపారాలు సామాన్యంగా ఉండుమ. ఉద్యోగంలో మంచి పేరు సంపాదిస్తారు.

తుల

(చిత్త 3, 4 స్వాతి, విశాఖ 1. 2 3)

మీరు అతిశయోక్తుంగా జాగ్రత్తగా ఉండడం మంచిది కొందరు మిమ్మల్ని రెచ్చగొట్టడానికి ప్రయత్నాలు చేస్తారు పనుల బాధ్యతలు శక్తికి మించి ఉంటాయి ఉన్నగొప్పతన మేమిటంటే ఎటువంటి కష్టాలకైనా నిలబడకలుగుతారు. మీ కింద బ్రతికేవారే మీ పురోగమనానికి అవరోధాలు కలిగించడానికి రహస్యపు పనులు చేస్తారు ఆదాయం పెంచే ఆలోచనలు చేస్తారు స్థిరాస్తిమీద పెట్టుబడులు పెంచుతారు. బంధుపృద్ధి కల్గుతుంది. అగ్రిమెంట్లకు అలస్యమగును. కోర్టు వివాదాలలో జయంపొందుతారు. మీ శత్రువులకు మిమ్మల్ని చూస్తే భీతి కల్గుతుంది. కుటుంబ విషయాలలో సమరసంగా జరిగిపోతుంది. మీకు గరృకోశంలో స్వల్ప అనారోగ్యం కలుగుసూచనలున్నవి. వాహన సుఖం పొందుతారు శుభవార్తలు అందుతాయి, ప్రాత కోతలు, రిజిస్ట్రేషన్లు పూర్తి చేస్తారు. ప్రయాణాలు సాగవు పాడి పంటలు తృప్తిగా ఉండును. వృత్తి వ్యాపారాలలో కార్యభారం అధికంగా కనిపించినా ఫలితం అనుకూలంగా ఉంటుంది. ఉద్యోగంలో తీరిక ఉండదు

వృశ్చికం

(విశాఖ 4, అనూరాధ జ్యేష్ట)

మీరు పైకి డాంబికంగా కనిపించినా మనసులో ఆందోళనలు అనుమానములు వేధిస్తూ ఉంటాయి ప్రారంభించిన పనులు పూర్తి అవుతాయనే నమ్మకముండదు కాలధర్మాన్ని బట్టి మీరు ఊహించని ఆటంకాలు కల్గుతూ ఉంటాయి ముందుకు పోలేక వెనుకకు తగ్గడానికి మనసు ఒప్పక బాధపడతారు ఎవరితో మాట్లాడినా విరోధాలు వస్తాయి కారణంలేని నిందలు వచ్చి పడతాయి. ఆరోగ్యాలు కూడా తృప్తిగా ఉండవు డబ్బు ఇబ్బందులు ఉండవు వృథా ఖర్చులు పెరుగుతాయి. మీకు సౌర్యమైనంత వరకు ఓర్పు నిదానాలు అవసరం. బంధువుల కాకపోకలుంటాయి. స్థిరాస్తికి సంబంధించిన పనులు నిర్ణయానికి రావు మీరు మనసులో కల్మషం లేకుండా ఉన్నదున్నట్లు మాట్లాడడంవల్ల కొన్ని చిక్కులు వచ్చి పడతాయి. కుటుంబ వాతావరణం ప్రశాంతంగా ఉంటుంది శాంట్రాక్టు పనులు, చుకుకుగా సాగవు. మీముందు సహాయం చేస్తామని మాట ఇచ్చిన అధికారులు పనిలో వ్యతిరేకం చేస్తారు. వృత్తి వ్యాపారాలకు సంబంధించిన వయత్నాలు వారప్రారంభంలో పూర్తిచేసుకోండి. ఉద్యోగంలో చురుకుదన ముండదు.

ధనుస్సు

(మూల పూర్వాషాఢ, ఉత్తరాషాఢ1)

మీకు తీరిక ఉండదు సాధించేపనులు ఉండవు మనసులో ఎప్పుడూ ఆలోచిస్తూ ఉంటుంది. ప్రస్తుతంలో ఎవరిని నమ్మేశాలంకాదు. కొందరు వయసు

గా మీ అవసరం కల్గినప్పుడు మీ ఎదుట పొగిడి వారి పనులు చక్కచేసుకుంటారు. మీ స్వంతపనులకు ఒక్కరూ సహాయం చేయరు గౌరవ మర్యాదలు కాపాడుకుంటారు మీ స్వశక్తితో ఒక ముఖ్యమైన వ్యవహారం చక్కచేసుకుంటారు. ఇంజనీరింగు శాఖకు చెందిన వారికి ప్రోత్సాహంగాఉంటుంది. డబ్బు ఇబ్బందులుండవు అనవసరపు ఖర్చులు వైద్యుల బిల్లులు పెరుగుతాయి. బంధువులతో వృథా కలహాలు. నిష్ఠూర్యాలు వచ్చే సూచన లున్నవి కొన్ని సందర్భాలలో ఇతరులకు చాకిరీ చేయడానికే పుట్టేమా అని అనిపిస్తుంది. ఏలోటు లేకపోయినా సుఖం ఉండదు. కాంట్రాక్టు పనులు మీరనుకున్న ప్రకారం సాగవు త్రిప్పట ఎక్కువగా ఉంటుంది. ప్రయాణాలు చేయకండి. వృత్తి వ్యాపారాలలో వెట్టుబడులు పెంచవలసి ఉంటుంది. ఉద్యోగంలో మీరు ఊహించినట్లు శాకుంటా మరొక విధమైన ఉపకారం పొందుతారు.

మకరం

(ఉత్తరాషాఢ 2 3, 4, శ్రావణ, ధనిష్ట 1, 2)

మీరు జాగ్రత్తగల మనిషని అందరూ గౌరవిస్తారు దానికి తగిట్లు మీరు కాలాన్ని, మనుష్యులను కనిపెట్టి నడుకు పోతారు. మీ అంచనా ప్రకారం పెనుకముందు పనులు జరుగుతూ ఉంటాయి. రాబడి తృప్తిగా ఉంటుంది. కుటుంబ వాతావరణం ప్రశాంతంగా గడచి పోతుంది. పిల్లల శుభకార్యాలోచనలు చేస్తారు ముఖ్యమైన ప్రాతకోతలు పూర్తి అవుతాయి. కమీషన్ బేరం లాభిస్తుంది. స్పెక్యూలేషన్ లో నష్టం రాదు. భాతృవర్గ బంధువులకు ఉపకారాలు చేస్తారు పుణ్యకార్యాలు యందు ఆసక్తి పెరుగుతుంది మీపురోభివృద్ధికి సంబంధించిన సంతోషవార్తలు అందుతాయి, ఇతరుల పనులలో ధైర్య సాహసాలు పెరుగుతాయి అధికారులను కలుసుకుంటారు. స్థిరాస్తి అభివృద్ధికి ప్రయత్నాలు అనుకూలించును. శత్రుభయం కల్గుతుంది పాడిపంటలు తృప్తిగా ఉండును వౌకర్లను పెంచుతారు. రిజిస్ట్రేషన్ గవర్నమెంటుతో సంబంధించిన పనులు పూర్తి అవుతాయి. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహంగా ఉండును ఉద్యోగంలో కారణం లేని అనుమానాలు వస్తూంటాయి.

కుంభం

(ధనిష్ట 3 4 శతభిషం, పూర్వాభాద్ర 1. 2. 3)

ఎప్పటికప్పుడు పరిస్థితులు అనుకూలిస్తున్నట్లే కనపడతూఉంటాయి. శ్రమకు లోటుండదు. చేతినిండా పనులు మెలుగుతూ ఉంటాయి చివరికిచూస్తే ఏపని అయినట్లు కనిపించదు, అందుకు మీశక్తి లోపమని చెప్పడానికి వీలులేదు. ఆదాయం ఏదో రూపంలో చేతికందుతుంది ఖర్చులు మాత్రం విపరీతంగా పెరిగిపోతాయి మధ్యవర్తులవల్ల మోసం కలుగకుండా చూడండి. విద్యార్థులకు సంతోషవార్తలు వస్తాయి. ముందు కార్యక్రమాల ఆలోచనలు చేస్తారు. స్థిరాస్తికి సంబంధించిన లాలోదేవీలు అగ్రిమెంట్లు వారప్రారంభంలో పూర్తి అవుతాయి. అధికారులతో కొద్దిమార్పు నాలువచ్చే అవకాశాలున్నవి. శుభకార్యాలోచనలు జరుపుతారు. దానికి ఆప్తుల ప్రోత్సాహముంటుంది కొందరపాటు మాత్రం పనికిరాదు. కుటుంబంలో కొద్దిమార్పులు కనిపించును పాడిపంటలు ప్రోత్సాహంగా ఉండును. రచయితలకు సినిమాలకు సంబంధించిన వారికి మాతన అగ్రిమెంట్లు పొందుటకు కాలం అనుకూలంగా ఉంటుంది. వ్యాపార అభివృద్ధి ప్రయత్నాలు కలసి వచ్చును. ఉద్యోగ ప్రయత్నాలు ఎటూ తేలకుండా స్థంభించి పోతాయి

మీనం

(పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

మీకు నూతన అవకాశాలు లభించును. వాటిని చెడగొట్టుకోకుండా వినియోగించుకునేబుద్ధి చాతుర్యంఉంది మీరు వ్యవహారాలలో ఎవరిని నిర్లక్ష్యంగా మాట్లాడకండి వార ప్రారంభంలో మీరు ఊహించని చిత్రమైన సంఘటనలు కనిపించును. దానితో మీలో కొన్ని శుభమైనమార్పులు కనిపించును, ఆర్థికంగా లోటుండదు. బయటనుండి రావలసిన పైకాలు చేతికందును. బంధువులకు సహాయంచేస్తారు అగ్రిమెంట్లు గవర్నమెంటుతో సంబంధించిన పనులు పూర్తి చేసుకుంటారు. కుటుంబంలో

ప్రధాన అతిథి

(శివ పేజీ తరువాయి)

గంట తర్వాత అనంగుని ప్రవేశంగానికి వచ్చారు అప్పుడే గళ్ళంతు స్పష్టమయింది. అతను ఆవేగ పూర్వకమైన భాషతో అన్నారు. అనంగుడే యీ గ్రామంలో మొదట బలైనవాడు కాగు. ఈ గ్రామం వీరమాత ఇక్కడి వారి [illegible] కాగుల్ని తల్చుకుంటే తల పైకి [illegible] హృదయ పదిమూళ్ళు పొంగుల [illegible] దాకితోపాటు అనంగుని మాట [illegible] ఉస్తే భూ,భూభూ, [illegible] యారుగానే వున్నట్టుంది [illegible] డొక్కు విద్యుద్వేగంతో వణకుతల మిదుగా శబ్దం చేసుకుంటూ స్టేజిల్లో మీదికెళ్ళి పడ్డాడు. ఆ పెద్దమనిషి కూడ అతివేగంగా తలదాచుకుని తన్ను తానురక్షించుకున్నారు అతని కపరత్న చూసియీ విధంగా ప్రజల సముఖానికి రావడం అతని కలవాటుందనిపించింది.

రెండు చేతులు ఎత్తి తిరిగి అతను ప్రారంభించారు. "సోదరులారా నన్ను తప్పర్థం చేసుకోకండి అనంగునిమాట జ్ఞాపకం వస్తే నిజంగానే భూ, భూ"

ఏమిటి మళ్ళీ భూ, భూ!మరో ఊరు వాడికింత సాహసమా చర్మం ఒలిచెయ్యండి వెధవకు

చిన్న వెదురుకర్ర గురి తప్పివెళ్ళి పెటమాక్సు లైటుమీద పడ్డాడి,లైటు గుండపిండయి పోయింది. చీకటి సదవకాశాన్ని చూచుకొని ఆ పెద్దమనిషి స్టేజిమీద నుండి గెంతి శరవేగంతో పరిగెత్తారు ఎటువైపో పరిగా తెలియలేదు.

జరిగింది నేను ముందుమండి చూస్తేనే వున్నాను. ఆ పెద్దమనిషి తప్పేమీలేదు అంతా రెక్కపురుగులు దేసినపనే మైదానంలో బోలెడు ఎగురుతుండే లైట్లు వెలిగ్గానే అన్నీ స్టేజిమీదకు వచ్చాయి అంతేకాక ఆ పెద్దమనిషి మాట్లాడే సదవకాశాన్ని చూసి నోట్లోను ముక్కులోను ప్రవేశించేదుకుప్రయత్నించాయి అందువల్లే వ్యక్తి చిక్కులో ఇరుక్కున్నాడు

గాని ఎవరిదంకా బోధపర్చగలరు. ఎవరిబోధపర్చగలరు మైదానంలో అప్పుడే ఇంత యుద్ధం ప్రారంభమయిపోయింది వ్యవహారంచూస్తే మదనపూర్ వాళ్లు కొంతమందిగుమిగూడివారిగ్రామవాసి యొక్క అవమానాన్ని ప్రతీకారం తీర్చుకుందికి బద్ధ కంకణాలని పించింది.

ఇటికముక్కలు కోబ్బరి డొక్కులు

లోగడ ఉన్న చిశాకులు తొలగిపోయి ప్రశాంతత ఏర్పడుతుంది శక్తికిమించిన శ్రమ పడ్డంవల్ల మీశరీర ఆరోగ్యం బాగుండక పోవచ్చు. పాడిపంటలు అభివృద్ధిగా మండును. భూములు మరమ్మతులు చేయిస్తారు కంట్రాక్టు పనులు లాభించును శుభవార్తలు వింటారు. విద్యార్థులకు వంతొమంగా ఉంటుంది. శత్రువులను లొంగగొట్టకల్గుతారు. శుభకార్యములు స్థిరపడతాయి వృత్తి వ్యాపారాలశృతి కలసి సస్తూంది. ఉద్యోగం గౌరవంగా సాగిపోతుంది.

మీ ప్రశ్నకు జవాబులు

ఎల. రావు (రాంకోడ్) ఇంకా రెండు సంవత్సరములు తరువాత గవర్నమెంటు ఉద్యోగము దొరుకును

తి జా. దేవి (హైదరాబాద్) మీ ట్రయినింగు పూర్తి అవుతుంది. పై సంవత్సరము వివాహము జరుగును భర్త రూపవంతుడు గవర్నమెంటు ఉద్యోగములో ఉండువాడు దొరుకును

ఉ. మో. రావు (మామిళ్ళగూడెం) టెక్నికల్ విద్యాయోగమున్నది.

తి గం రావు (హైదరాబాద్) ఉద్యోగమే నడుచును ఈ సంవత్సరము నుంచి ఆర్థిక పరిస్థితి చక్కబడును

దం.బా (జాబాద్) ఒక సంవత్సరం లోపు వివాహము కు బలముగా యుండునుకుటుంబములో ఆనందంగా ఉంటుంది.

వి ప్రసాద్ (సికింద్రాబాద్)మీకష్టములు ఎల్లకాలము ఉండవు మనసు ఆనవసరంగా అనుమానాలతో పాడు చేసుకోకండి వచ్చే జూన్ నుంచి మెరుగుగా ఉంటుంది.

కొం. గౌ శంకర్ (జాబాదు) ఇంజనిరింగు విద్యయందు కృషి చేయండి

చి జ. ఆచార్య (నబాబుపేట)మీ ప్రేమ కలాపాలకు ఆటంకములు వచ్చును, దానివల్ల అవమానములు రాకుండా జాగ్రత్త పడండి.

బొ. రాకృ. రెడ్డి (కొంపల్లి)మీ ఉద్యోగ ప్రయత్నములు అనుకూలించును. వివాహము ఈ సంవత్సరమగును స్థిరాస్తి సంపాదిస్తారు పై విద్యకు ఆటంకాలు వచ్చును

ము రా లింగం (డిచిపల్లి) పై సంవత్సరం నుంచి మీకు అన్నివిధముల జయప్రదంగా ఉంటుంది వచ్చే జూన్ లోపల మీ ప్రయత్నం అనుకూలించే సూచనలు కన్పించును

మీ ప్రశ్న

మా దైవజ్ఞులను మీ భవిష్యత్తు గురించిన ఒక ప్రశ్నకు జవాబు ఇచ్చుటకు ఏర్పాటు చేసినాము. ఈ క్రింది వివరములతో ఈ కూపము పంపినంతట జవాబుకు ఎదురు చూడవచ్చును

పూర్తి పేరు	....
ప్రశ్న	....
పుటినస్థలము పేరు	....
సమయము	....
పుట్టిన తేది	....
విలాసము	....

మాతృత్వానికి

(శివ పేజీ తరువాయి)

లుకో!" అని పొచ్చరించి వరండాలోకి వచ్చాడు ధర్మారావు

రాధకు ముచ్చెమటలు పోశాయి ఇన్నాళ్ళూతమ చెప్పినట్లు వినే ధర్మా ఈ విధంగా తనను నానామాటలు అంటాడని శాసూహించలేదు. దీనికంతటికి కారణం ఆ గోపిగాడే! దిక్కుమాలిన వెధవ. వాడిని కూడా నారంగడితో సమంగా పెంచాలట! నా వరాలబాబు రంగడెక్కడ? పుట్టుకదో నేతల్లినిచంపిన ఆ దిక్కుమాలిన గోపీఎక్కడ? వాడికి నాబాబుతో సావత్యమా? ఇలాటిఆలోచనలన్నీ రాధ మస్తిష్కంలో మెదిలాయి అంతే కాదు ఆవి తీవ్రరూపందాల్చి, గోపిపైన ప్రతీకారం తీర్చుకోవటానికి కార్యరూపం దాల్చాయి.

ఒక్కసారిగా. ప్రక్క గదిలో ఆడుకుంటున్న గోపిని జుట్టు పట్టుకొని లాక్కొచ్చి, నీవుమీద కసిగా వాలుగు బాదింది.

"వెధవా! నిగ్గులేక మీవాన్నతో జామీద కొండిలు చెప్తావా!"

"నేనేమి చెప్పలేదమ్మా!"

"అమ్మట అమ్మ .... ఎవర్రా నీ అమ్మ? అమ్మ అన్నానంటే పాత పెట్టా!"

"అమ్మా! అదేమిటి అలా అంటావు .... నీవేగా మాఅమ్మ . .."

"కాదు. . అది ఏనాడో చచ్చింది"

"నిజంగాను ... మా అమ్మ చచ్చిపోయిందా .... కాదు.... నేనుసమ్మను . . నీవే మా అమ్మమ .... నీవే మా అమ్మవు"

"నోర్ముయ్... నేను నీ కమ్మవని ఎవరు చెప్పారు?" ఈ చెల్లాంటి యీ మాటల వెనుకవున్న కారణాలు గోపికి ఏం తెలుస్తాయి? అయినా అడిగాడు

"మరిమా అమ్మ ఎక్కడుంది?"

"ఏట్లో వుంది.... పో.... నిన్ను కూడా పిలుస్తున్నది" అన్నది రాధ

అంతే.... ఒక్క సారి "అమ్మా వస్తున్నా" అంటూ ఏటివైపు పరుగెత్తాడు గోపి.

* * *

గోపివెళ్ళి పావుగంటయింది. నిజంగా ఏటివైపే వెళ్ళాడేమో అనే ఆలోచన వచ్చిన వెంటనే రాధ హడిలిపోయింది. తన తొందరపాటుని గ్రహించిందనే చెప్పాలి వెంటనే కంగారుగా బయట పేపరు చదువుకుంటున్న భర్తతో జరిగిన సంగతంతా చెప్పింది.

"ఎంత పనిచేశావే నీ మరాలా" అంటు ఏటివైపు పరుగెత్తాడు ధర్మారావు అతని వెనుక రాధ కూడా పరుగెత్తింది.

గోపి ఏరు చేరుకున్నాడు ప్రశాంతంగా ప్రవహిస్తున్న ఏటివైపు మాటిగా, వాడిగా, వేడిగా పడ్తున్న సూర్యకిరణాలతో తళ తళ మెరుస్తుంది. ఏటిలోని నీటి పుపరితలం ఏటికి అనతలివైపున ఎత్తుగా కొండలున్నాయి. ఇవతలి గట్టు నుంచి "అమ్మా!" అని కేక వేశాడు గోపి ఆకేకలు ప్రతిధ్వనిచాయి అమ్మ పిలుస్తున్నదనుకొన్నాడు గోపి ఆ మెచెప్పింది నిజం.... అమ్మ ఏటిలోనే వున్నది.... అదుగో రమ్మంటున్నది.... అని తనలోనే అనుకున్నాడు గోపి "వస్తున్నా అమ్మా ...వస్తున్నా" అంటూ ఏటిలోకి దూకాడు గోపి.... అంతే ..గోపి నీటిలో కలిసిపోయాడు

"గోపీ.... గోపి!" అంటూ పరుగెత్తుకుంటూ వచ్చిన ధర్మారావుకు నీటిపై తేలుతున్న గోపి శవం మాత్రం కనిపించింది

రాధ ఏటి వద్దకు వచ్చేపరికి, గోపి శవాన్ని గట్టుకు చేర్చాడు ధర్మారావు గోపి పైబడి బావురు మంటున్న ధర్మారావును ఎలా ఓదార్చాలి అనే ఆలోచనలేదు రాధకు ధర్మారావు లేచాడు మొహం ఎఱ్ఱగా తయారయింది నివ్వుకణాళ్ళాటి కళ్ళతో తీక్షణంగా చూస్తున్న ఆ చూపును ఎదుర్కొన లేకపోయింది. రాధ తలవంచుకొనే వుంది

"ఛీ! రాక్షసీ.. నవతి కొడుకని గోపిని అన్యాయం చేశావు వాడికి కనీసం ఒక్కవాడైనా కడుపునిండా తిండి పెట్టిరుగావు నివుచేసిన పాపాలకు నిన్ను భగవంతుడు కూడా క్షమించడు"

"ఇంత వుపద్రవం జరుగుతుందనుకోలేదండి. ఏదో వొళ్ళు తెలియని కోపంతో అలా అన్నాను." గోపి ఇంతపని చేస్తాడనుకోలేదండి " అందిరాధ.

"రాధా . . ఇప్పుడెన్నమనుకొని ఏం లాభం. . ఎవరు తీసిన గోతులో వారే పడ్తారు ... నిను గోపి సీత కొడుకుగాదు నీ కొడుకే.... నీకన్నా కొడుకునీవే చేతులారా చంపుకొన్నావు అనుభవించు. . కడుపు శోకం నాతోపాటు నీవూ అనుభవించు" అన్నాడు ధర్మారావు

"ఏమన్నారు? గోపి నాకొడుకా?" ఆశ్చర్యంగా ఆవేదనగా అడిగింది రాధ.

"అవును గోపి నీకొడుకే! రంగడే సీత కొడుకు అసలు రహస్యంనిను. మీయిద్దరూ ఒకే రోజున ప్రసవించారు తరువాత సీత మరణించింది తల్లిలేని పిల్లడు ఏమి అవస్థలు పట్టాడో అనే జాలితో నేనే సీత కొడుకునీ ప్రక్కలోను నీకొడుకును సీత ప్రక్కలోను పడుకో బెట్టాను అప్పటికి నీకు స్పృహ్య లేదు" అని అసలు సంగతి చెప్పాడు ధర్మారావు

"గోపీ.... అయ్యో నా గోపి! ఎంత పనిజరిగింది రా బాబూ! రాక్షసిని నిన్ను పొట్టన పెట్టుకున్నాను అయ్యో.... గోపి! అంటూ గోపి శవం పైబడి బావురుమంటున్న రాధ రాధ లోని మాతృ హృదయం గోపి ఎడల తెంచుకున్నది క్షణమే

"రాధా! బ్రతికినన్నాళ్ళు వాడిని బాధలు పెట్టావు కడుపునిండా మంచి నీళ్ళుకూడా నీచేతులుమీదుగా ఇచ్చి ఎరుగవుఈబాడువిన్నికన్నీళ్ళుశార్వినా. ఎంత అశ్రుతర్పణత జరిగి జా. మనల్ని వదలివెట్టిన గోపి, మళ్ళీమన దగ్గర చేరాడు" అన్నాడు ధర్మారావు అశ్రపూరిత నేత్రాలనుతుడుచుకుంటూ.

పోయాను.

అవునుసార్. నేనే మిమ్మల్ని సన్మాన పూర్వకంగా తీసుకొని వచ్చాను. తిరిగి నేనే సగౌరవంగా దిగ చేడుతున్నాను.

(సమాప్తము)

పెద్దాపురంలో బాలలగ్రంథాలయానికి ప్రారంభోత్సవం

పెద్దాపురం, మే 11

పెద్దాపురం పురపాలక సంఘ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యమున బాలల గ్రంథాలయము పెద్దాపుర పురపాలక సంఘ ఉపాధ్యక్షులైన డాక్టర్ సి.టి. ఆచారి గారి అధ్యక్షతను తూర్పుగోదావరి జిల్లా విద్యాశాఖాధికారిణి శ్రీమతి కె. సుబ్రహ్మణ్యేశ్వరి బి.ఎ.ఎల్.టి. గారు ప్రారంభం చేసిరి ఈ సందర్భమున పురవీధులవెంట బాలబాలికలు పురప్రముఖులు ఉపాధ్యాయులు స్థానిక ప్రభుత్వ ఉన్నతోద్యోగులతో ఊరేగింపు జరిగినది. పురపాలక సంఘ సం. శివ పాఠశాలలో బాలల గ్రంథాలయ స్థాపన ముందుగా ప్రాథమిక పాఠశాలల క్లబ్ అండ్ గైడ్స్, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు ఉపాధ్యాయినులు అధ్యక్షులకు తూర్పు గోదావరి జిల్లా విద్యాశాఖాధికారిణికి, మున్సివల్ కమీషనరుకి వీరయ్య బి.ఎ.గారికి, మరియువారి సతీమణి శ్రీమతి బి. ప్రసూనాదేవి గారికి గార్డ్లఆఫ్ ఆనర్ యిచ్చిరి. అనంతరము శ్రీ బి. వీరయ్య బి.ఎ పతాకోత్సవము చేసిరి బాలల గ్రంథాలయము శ్రీమతి కె. సుబ్రహ్మణ్యేశ్వరి గారు ప్రారంభోత్సవము చేసిరి సర్వతీపూజ, గ్రంథాలయములోనిపుస్తకములను బాలబాలికల కిచ్చుట చేసిరి.

తదుపరి యూనియన్ ప్రత్యేక సమావేశములో శ్రీమతిం కె సుబ్రహ్మణ్యేశ్వరి అధ్యక్షతను యూనియన్ కార్యదర్శి శ్రీ పాలకుర్తి వెంకట్రాజు గారు. వార్షిక నివేదిక సభవారికి సమర్పించిరి. యూనియన్ ప్రసిడెంటు శ్రీ ఎ.వి. శీతారామారావు ఉపాధ్యాయుల కష్టనిష్టురములను వివరించుచూ వినతి పత్రము సమర్పించి ఈవినతి పత్రములో 5 వ తరగతి చదివి వుత్తీర్ణులైన పిల్లలను పాఠశాల రికార్డు పీటుకు గౌరవము యిచ్చి సెకండరీ పాఠశాలలో 1 వ పారంలో సరాసరి ప్రవేశ పరీక్ష లేకుండ చేర్చుకొను ఏర్పాటు చేయవలసినదని ఉపాధ్యాయులకు 60 సం॥ రం వరకు ఉద్యోగము చేయుటకు అధికారము యివ్వవలసినదనియు, ఎయిడెడ్ ప